వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 18 సెప్టెంబరు, 2023



## అనారోగ్యంతో బాధపడుతున్నాం కేసీఆర్ సార్ సమస్యలపై స్పందించండి

### ఏడవ రోజుకు చేరిన నిరవదిక సమ్మె

రాయికల్(వాయిస్ టుడే) అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఏడవ రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ మేము అనారోగ్యంతో భాధపాడుతున్నాం. మేము మి తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని, ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాధ్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చెరుకు పార్వతమ్మ, రోజా, లావణ్య, రమాదేవి, పద్మ, రాధ, రమ, ఉమాదేవి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విజయభేరికీ కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

### తుక్కుగూడ సభకు దొంతి నుంచి తరలిన నాయకులు

నర్సాపూర్ (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో టీపీసీసీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటుగా శివ్వంపేట మండలం దొంతి గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో దొంతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. గ్రామంలోని ప్రధానరహదారి గుండ భారీ ర్యాలీతో మొదటగా శివ్వంపేట మండల కేంద్రానికి బయలుదేరి, అక్కడి నుండి నర్సాపూర్ మీదుగా తుక్కుగూడ విజయబేరి సభకు తరలివెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భవన్నగారి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్బంగా భవన్నగారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా, అమమ్యాలకు ఆశపడకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీపై ఉన్న అభిమానంతోనే ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దొంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, బొట్టు చంద్రం, నీరుడి మురళీ, వడ్డే నర్సిములు, నీరుడి రవి, కోదాస్ శంకర్, గోసికే స్వామి, గంట శ్రీకాంత్, మంద శ్రీనివాస్,ఎరుకలి పోచయ్య, కుమ్మరి రాజు, దాసరి నాగరాజు, తుడుం నర్సిములు, అనిల్ కుమార్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ సంబురాలు

నర్సాపూర్ (వాయిస్ టుడే): తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటుగా శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన శివ్వంపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన శివంపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ లతోపాటుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత శాఖ అధికారులు, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ఎదుట సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం సిద్ధిస్తే, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న నాటి కేంద్ర సాయుధ బలగాలు, నిజాం నిరంకుషత్వాన్ని ఎదిరించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆ తర్వాత తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశించడం శుభ పరిణామం అని, విద్యార్థులకు భావి భారత పౌరులకు తెలంగాణ విమోచన దినోత్సవ చరిత్రను, నాటి ఉద్యమ ప్రస్థానాన్ని ఈ విమోచన దినోత్సవ సంబరాలు ద్వారా తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

# చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే లు



మెదక్ (వాయిస్ టుడే ప్రతినిధి ): రాష్ట్రంలోని మత్స్య సంపద పై పూర్తి హక్కులు మత్స్యకారులకే కల్పించిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఆదివారం మెదక్ లోని గో సముద్రం చెరువు లో %మీూా% లు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డి లతో కలిసి ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం మత్స్యకారులకు 25 మత్స్య సొసైటీల కు చెందిన వెయ్యి మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యరంగాన్ని నాటి ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పెద్ద ఎత్తున మత్స్య రంగ అభివృద్ధి కి నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లక్షలాదిమంది మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా చేప, రొయ్య పిల్లలను విడుదల చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున నీటి వనరులను అభివృద్ధి చేసుకొని ప్రతి నీటి వనరులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఫలితంగా మత్స్య సంపద మూడింతలు పెరిగిందని, మత్స్యరంగం అభివృద్ధి సాధించిందని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. సంపద సృష్టించాలి... పేదలకు పంచాలనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు పెరిగిన మత్స్య సంపద ఫలాలు అర్హులైన మత్స్యకారులకు అందాలనే ఉద్దేశం తో నూతనంగా లక్షమంది మత్స్యకారులకు వివిధ మత్స్య సొసైటీలలో సభ్యత్వాలు కల్పిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేస్తూ ఈ వృత్తి గౌరవాన్ని మరింత పెంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్,కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరిక్రిష్ణ,గ్రందలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి,మునిసిపాలిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు మత్స్య శాఖ ఎడి రజని తదితరులు పాల్గొన్నారు.

## సిడబ్ల్యూసి సభ్యుడు శశిథరూర్‌కు ఘనస్వాగతం పలికిన రొండా మల్లారెడ్డి



నర్సాపూర్ ( వాయిస్ టుడే ) కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని హైదరాబాద్ నగరంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికీ అదేవిధంగా నగర శివారులోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభ కు వీచేస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డా. శశిథరూర్ ను కంటోన్మెంట్ ఎన్నికల ఇన్చార్జి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సీనియర్ నాయకులు రొండా మల్లారెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో శశిథరూర్ కు సాదరంగా ఆహ్వానించి, రొండా మల్లారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో డా. రొండా మల్లారెడ్డి ఆయన మిత్ర బృందం శశిథరూర్ ను సాదరంగా ఆహ్వానించి, పూలమాలాలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ రాజకీయ పరిస్థితులపై రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ మార్పులపై శశిథరూర్ డా. రొండా మల్లారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

## నిజాం మెడలు వంచి తెలంగాణకు విమోచనం కల్పించిన ధీశాలి సర్దార్ వల్లభాయ్ పటేల్




గంభీరావుపేట సెప్టెంబర్ 17 వాయిస్ టుడే ప్రతినిధి : ఆదివారం గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ శాఖ 17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మండల అధ్యక్షుడు గంట అశోక్,, కొక్కు దేవేందర్ యాదవ్ మేకార్తి శ్రీనివాస్ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, దేవసాని కృష్ణ , లక్ష్మీపురం రాజు బోయన్నగారి శ్రీనివాస్, కోడే రమేష్ లు పాల్గొన్నారు. గాయత్రి ఫంక్షన్ హాల్ గంభీరావుపేట లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వకర్మ ల కృతజ్ఞత సభ నిర్వహించారు. నైజాం విముక్త స్వాతంత్ర పోరాటంలో అమరులైన అమరులను స్మరించుకున్నారు. నైజాం సైనికులపై తెగించి తిరగబడి పోరాటం చేసిన రోజులను ధైర్యసాహసాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధిస్తే తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు చిత్రహింసలకు గురయ్యారని, ఆనాటి భారత హోంశాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం మెడలు వంచి తెలంగాణకు విమోచన కల్పించడం జరిగిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి నాయకులు తెలిపారు.




## హలో ముదిరాజ్ చలో కామారెడ్డి

### ఈనెల 25న జయప్రదం చేయాలి: బొక్కల వేణు, విజయానంద్ భూపాల్

కామారెడ్డి పట్టణం (వాయిస్ టుడే) సెప్టెంబర్ 25న కామారెడ్డి జిల్లా కేంద్రంలో హలో ముదిరాజ్ చలో కామారెడ్డి కార్యక్రమం జయప్రదం చేయాలని కామారెడ్డి నిజామాబాద్ జిల్లా ముదిరాజు లు జయప్రదం చేయాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు కరాటే రమేష్ ముదిరాజ్, భూపాల్ విజయానంద్, బొక్కల వేణు, పిల్లి మల్లేష్, మేముల రవీందర్ లు విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25న సోమవారం నాడు హలో ముదిరాజ్ చలో కామారెడ్డి వేలాది మందితో ధర్మ యుద్ధం ర్యాలీ నిర్వహిస్తున్నామని రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలని, ఒక్క ముదిరాజ్ కు టిఆర్ఎస్ లో టికెట్ ఇవ్వకపోవడం తీరని అన్యాయమని ముదిరాజులంతా బాధపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేమెంతో మాకంత అనే రూపంలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 115 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి టిఆర్ఎస్ పార్టీ ఒక్క టికెట్ ముదిరాజు లకు ఇవ్వకపోవడం 60 లక్షల మంది ముదిరాజులను అవమానపరిచిందని వారు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల సత్తా ఏందో చూపించడానికి ఇంటికి ఇద్దరు ధర్మయుద్ధం ర్యాలీలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం నాటి హలో ముదిరాజ్ చలో కామారెడ్డి ర్యాలీని జయప్రదం చేయాలని ముదిరాజులను రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు కోరారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే) తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు ఎస్పీ చంద్రయ్య, ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి,ఆర్ఐ లు యాదగిరి మధుకర్,సి.ఐ లు అనిల్ కుమార్, ఉపేందర్, మధుకర్,రఘుపతి,కృష్ణమూర్తి,ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ -జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ

వేములవాడ: భారత స్వాతంత్ర్యం తరువాత తెలంగాణ ప్రాంతం సంవత్సర కాలం రజాకారు నిజాం రాక్షస నిరంకుశ పాలనపై పోరాడి ఎందరో త్యాగధనులు ప్రాణాలు అర్పించి విమోచన జరుపుకుంటే ఆ అమరవీరుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా చేస్తామాని గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం వారి త్యాగాలను మరిచి ఎంఐఎంకి తొత్తుగా మారి బోగాలకు అలవాటు పడ్డది బిజెపి పార్టీ గత ముప్పై సంవత్సరాలుగా తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుతుంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ దినోత్సవం అధికారికంగా జరిపి అమరుల త్యాగలకు గౌరవం కల్పిస్తుంది సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈ రోజు వేములవాడ పట్టణంలో పాత ఆంధ్రా బ్యాంక్ ముందు జాతీయ పతాక ఆవిష్కరణ జరిపి విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# జాతీయ సమైక్యత వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే) సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ సమైక్యత వేడుకలకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ లో ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేష్ ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఆ వెంటనే ఐడిఓసి స్టేట్ ఛాంబర్ లో పాత్రికేయులతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ చిట్ చాట్ చేశారు. ప్రభుత్వ అధ్వర్యంలో జాతీయ సమైక్యత వేడుకలకు ఎందుకు నిర్వహిస్తున్నామో, భారత్ అంశాల పై మాట్లాడారు. 9 ఎండ్లలో సిఎం శ్రీ కేసిఆర్ నాయకత్వంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణను నిలిపామని చెప్పారు. మంత్రి కే తారక రామారావు మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాలలో గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు.అన్ని ఆలోచించే జాతీయ సమైక్యత దినోత్సవం చేస్తున్నాం. అన్ని ఆలోచించే హైదరాబాద్ సంస్థానం విలీనం ను జాతీయ సమైక్యత దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న భారతదేశం ఇంతకుముందు బ్రిటీష్ ఇండియా, నాన్ బ్రిటీష్ ఇండియా కు ఉండేదని అన్నారు.



నాన్ బ్రిటీష్ ఇండియాలో హైదరాబాద్ సంస్థానం కూడా భాగమన్నారు. రాచరిక పాలన నుండి విముక్తి పొందిన ప్రజాస్వామ్య పాలన ఆవిర్భవించిన 17, సెప్టెంబర్ 1948 నీ భిన్న ఆలోచన విధానం తో కొందరూ విమోచన, విలీన, విద్రోహ దినంగా పిలుచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తాము మాత్రం అన్ని ఆలోచించే తెలంగాణ భారత దేశంలో భాగం కాబడిన సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినంగా ప్రకటించి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇండియాకు పర్యాయపదం భారత్ అని రాజ్యాంగ పీఠికలోనే ఉంది.ఇండియాకు పర్యాయపదం భారత్ అని రాజ్యాంగ పీఠికలోనే ఉందనీ. రాజ్యాంగసభలో సమగ్రంగా చర్చించే సభ్యులు ఈ విషయాన్ని చేర్చారని అన్నారు. ఇంగ్లీష్ వెర్షన్ లో ఇండియా దట్ ఈజ్ భారత్ అని , హిందీ వెర్షన్ లో భారత్ అంటే ఇండియా అని పేర్కొన్నారనీ తెలిపారు. దేశం రాష్ట్రాల సమాహారం అని పేర్కొన్నందున భారత్ మాత్రమే పేరుగా ఉండాలని అనుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అని చెప్పారు. భాషలు, భౌగోళిక పరిస్థితులకు నెలవైన భారత దేశంలో ఒకేదేశం– ఒకే ఎన్నిక, ఒకే దేశం – ఒకే భాష , అధ్యక్ష తరహా పాలన ఆలోచనలు సరికాదన్నారు. భిన్నవైరుధ్యాల భారతదేశంను కలిసికట్టుగా ఉంచుతుంది రాజ్యాంగమే విభిన్న భౌగోళిక పరిస్థితులు, భాషలు, సంప్రదాయాలకు నిలయమై ఉపఖండంగా వెలుగొందుతున్న భిన్నవైరుధ్యాల భారతదేశంను కలిసికట్టుగా ఉంచుతుంది రాజ్యాంగమేననీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ స్పష్టం చేశారు.